# ముందుమాట

**వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే నాస్తి కించన**
**వేంకటేశ సమో దేవో నభూతో నభవిష్యతి**

"బ్రహ్మాండ భాండాలలో వేంకటాద్రికి సమానమైన దివ్యస్థలం ఎక్కడా లేదు. అలాగే శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సాటిరాగల దేవుడు అటు భూతకాలంలో లేడు. ఇటు భవిష్యత్కాలంలోను ఉండబోడు" - అని అర్థం.

ఇంతటి ప్రసిద్ధిని పొందిన ఈ పుణ్యక్షేత్రాన్ని గూర్చి వేదవ్యాసుడు అనేక పురాణాల్లో వివరించాడు.

శ్రీ వైకుంఠం నుండి శ్రీమహావిష్ణువు తొలిసారిగా ఆదివరాహస్వామిగా అవతరించి, హిరణ్యాక్షుని బారి నుండి భూదేవిని రక్షించి ఇక్కడే నిలిచాడు. అందువల్లే ఈ క్షేత్రం ఆదివరాహక్షేత్రంగా పేరొందింది. అలాగే రెండవ మారు సాక్షాత్తు శ్రీనివాసునిగా అవతరించి ఆకాశరాజు కూతురు పద్మావతిని వివాహమాడి ఈ క్షేత్రం మీదనే వెలసినాడు. తనను శరణువేడిన భక్తులందరి పాపాలను పోగొడుతూ, వారి కోరికలన్నింటిని తీరుస్తూ వున్న శ్రీ వేంకటేశ్వర స్వామి "కలౌ వేంకటనాయకః" అని ప్రసిద్ధిని పొందినాడు.

ఇలా వర్ణింపబడిన పురాణాల్లో, ఆదిత్య, బ్రహ్మ, బ్రహ్మాండ, పద్మ పురాణాల్లో వర్ణింపబడిన శ్రీనివాసుని దివ్య గాథను శ్రీ పార్థసారధి భట్టాచార్య గారు ఆంధ్రతాత్పర్య సహితంగా అందించగా 1962లో దేవస్థానం ప్రచురణగా వెలువడింది. అప్పటి ప్రతులు చెల్లిపోయినందు వల్ల పునర్ముద్రింపబడుతున్న ఈ గ్రంథం భక్తులందరి ఆదరాన్ని పొందగలదని ఆశిస్తున్నాం.

**కార్యనిర్వహణాధికారి**
తి.తి.దేవస్థానములు

గుణములను స్తుతించుటకై సృజియింపబడితిమి. కాని మే మంచరము కలసి సమిష్టిగకూడ ఆ మహాపురుషునిపావనఖాగ్రమందలి కల్యాణగుణములలో ఏక దేశమునుకూడ తెలిసికొని ఆ పని చేయజాలకున్నాము.

ఏవం సునిశ్చిత్య గుణైకదేశమాహాత్మ్యమే తే త్వవిజానన్త ఏవ
ఉపక్రాన్తాః స్తోతుమథో గుణైకదేశోఽప్యనన్తాత్మ కయాఽభివృద్ధః ॥

తా॥ ఈ నిర్ణయమునకువచ్చిన అనంతవేదములును, అనంతుని అనంత గుణములలో కొంచెమునైనను కీర్తించెదమని యెంచి అట్లుచేయ నారంభించగా ఒక్కొక్కగుణము సైతము అనంతమై కన్పట్టసాగెను.

తం వీక్ష్య తేఽన్యోన్యమథోచురేకం గుణం వదామో విసృజామ శేషాన్
ఆరేభిరే పూర్వవదేవ తేఽపి గుణా అనన్తా అభవచ్చ సోఽపి॥ ౫౮

గుణైః సుపూర్ణాః శుభదైరనన్తైః ప్రత్యేకశః కిరణానీవ పూష్ణః
విదిక్షు దిక్షూర్ధ్వమధశ్చ వేదా దృష్ట్వా గుణాన్ వ్యాపృతానిత్యవోచన్॥

తా॥ అంతట వేదములు తాము సంకల్పించినట్లుకాక ఆ గుణములలో ఏకదేశముకూడ అనంతముకాగా భయము చెంది అనంతగుణములలో ఒక గుణమునైనను కీర్తించవగునని యారంభించగా, ఆ సంకల్పితమైన ఒక్క గుణముకూడ అనంతమాయెను. ఆ దూశ్చర్యము చూచి పది దిక్కులందును నిరంతరముగ వ్యాపించిన సూర్యకిరణముల రీతిని భగవానుని ఏకగుణము కూడ అనంతమై తెలియవచ్చినంతట తమలో తాము ఇట్లని చెప్పుకొ సాగెను.

ద్రష్టుం శ్రోతుం కీర్తితుం వాఽపి బోద్ధుమశక్యం నః కిముత స్తోతుమేతాన్
అస్మానతీతాన్ వయమల్పసారాన్ కిం వర్ణయామోఽలమలం ప్రశంసయా॥

ఇత్యుక్తవన్తః స్వమనోనుసారాద్గుణానేతాన్ వర్ణయామాసురంజః
తథాఽపి తే పావనఖాగ్రగేషు గుణేష్వనన్తేషు విభాజితస్య ॥ ౫౯

ఇత్యుక్తవన్తః స్వమనోనుసారాద్గుణానేతాన్ వర్ణయామాసురంజః
తథాఽపి తే పావనఖాగ్రగేషు గుణేష్వనన్తేషు విభాజితస్య ॥ ౬౦

తా॥ ఓ దేవా! తత్త్వమెఱుగకయు ఉన్మత్తభాషితమునాకుతోచిన యంశ మును విజ్ఞాపింతును మన్నింపుము. నీపాదమాహాత్మ్యమును వినెడి భక్తులయొక్క అనాదప్రాప్తమగు నజ్ఞానాంధాకారమును పోగొట్టి వారలకు ఆత్మజ్ఞానమును ప్రసాదించుటకై అట్టి దివ్యశక్తిగల్గిన చక్రరేఖను నీ పాదములందు నీవు ధరించి యుందువని నా మతము — " సుదర్శన మహాజ్వాల కోటిసూర్య కోటిసూర్యసమ ప్రభ। అజ్ఞానాంధస్య మే దేవ విష్ణోర్మార్గం ప్రదర్శయ" అని గదా పూర్వాచార్యులు సుదర్శనమహిమను కీర్తించుచున్నారు.

పాదమాహాత్మ్యమంత్రాణాం 'సాఙ్గవేదచతుష్టయమ్ ॥ ౩౨

ఇతిహాసపురాణాని పంచోఽపనిషదాత్మికాః

సర్వవిద్యా దదా'సీతి దరరేఖాం పదఽదం ॥ ౩౩

తా॥ పాదమాహాత్మ్యమును చింతించువారలకు సాంగములగు చతుర్వేద ములు ఇతిహాసపురాణములు పంచోపనిషన్మయములగు సమస్తవేదాంతశాస్త్రములు వీని నన్నింటిని వీటి సంపూర్ణానుభవమును అనుగ్రహించి ఉద్ధారణచేయుటకై సంకల్పించి నీ పాదములందు శంఖరేఖను ధరించియుందువు.

పాదమాహాత్మ్యధ్యాతౄణా 'ముపద్రవకరాన్ ఖలాన్

దైత్యరక్షఃపిశాచాదీన్ కూశ్మాండబ్రహ్మరాక్షసాన్ ॥ ౩౪

సంచూర్ణయా'మీతి హరే గదారేఖాం పదేఽధరః

తా॥ నీ పాదమాహాత్మ్యమును ధ్యానించెడి వారలకు హానిచేసెడి దైత్యులు రాక్షసులు పిశాచములు కూశ్మాండబ్రహ్మరాక్ష సంగ్రహములాదిగాగల దుష్టులను సంహరించెదనను దీక్షను తెలియపరచుటకై పాదములందు గదా రేఖను ధరించి యుండవచ్చును.

పాదమాహాత్మ్యవక్తౄణా 'ముత్తమే మన్దిరే సదా ॥ ౩౫

పద్మయా భార్యయా సాకం పద్మజేన సుతేన చ

కుటుంబీ పద్మనాభోఽహం వసా'మీత్యేవ సూచయన్ ॥ ౩౬

పద్మరేఖాం పాదపద్మే పద్మేశ ! త్వం ధరన్నసి

నమో నారాయణాయాఖిలాఽసాధారణధరాయ చ
నమస్సమస్తకల్యాణాయ ధరణీధరరూపిణే ॥ ౨౫

అర్చ్యైరర్చ్యాయ యోగ్యాయాపి వంద్యవన్ద్యపదాయ చ
హిరణ్యగర్భగర్భాయ నమశ్శివశివాయ చ ॥ ౨౬

కందాయ శిపివిష్టాయ సచ్చిదానందరూపిణే
కర్మజ్ఞానవిరూపాయ శ్రుతిస్మృత్యాలయాయ తే ॥ ౨౭

యమాయ నియమాయాథ దానవ్రతకరాయ చ
తపస్వినే చ తప్యాయ తాపత్రయహరాయ చ ॥ ౨౮

తా॥ నారాయణుడను అసాధారణ వ్యవహారనామముకలిగిన నీకు నమస్కారము. భూవరాహరూపియగు నీవు గౌరవింపదగిన వారలకు గౌరవనీయుడవు. అర్చింపదగిన వారలచే అర్చింపదగినవాడవు. నమస్కరింపదగినవారలచే నమస్కరింపదగినవాడవు. బ్రహ్మను కనినవాడు శివునకు శివప్రదుడవు. కందశిపివిష్టాది రూపములుగల సచ్చిదానందరూపివి. యమ నియమాదులు దాన వ్రతములు వీటిని స్వరూపముగాగలవాడవు. తపస్సుచేయువాడవు. తపోరూపివి. తాపత్రయ హరుడవు.

యజ్ఞాయ విశ్వాయ సుమఙ్గళాయ సుతీర్థపాదాయ సుతారకాయ
ప్రసన్నలోకానుగుణాయ శమ్భవే శుద్ధాయ శశ్వద్గుణవర్మణే నమః॥

తా॥ ఓ దేవా! నీవు యజ్ఞస్వరూపుడవు. విశ్వరూపుడవు. మంగళప్రదుడవు. తీర్థపాదుడవు. తారకుడవు. భక్తులకోరికలనిచ్చెడివాడవు. కల్యాణగుణవిశిష్ట దివ్యమంగళవిగ్రహముగలవాడవు. నీకు నమస్కారము.

కర్మిణేఽకర్మలిప్తాయ జ్ఞానాయ జ్ఞానదాయినే
నిత్యముక్తాయ హరయే నిత్యముక్తిప్రదాయినే ॥ ౩౦

తా॥ ఓ దేవా! నీవు లోకసంగ్రహమునకై వివిధావతారములందు వర్ణాశ్రమోచిత కర్మలనాచరించెదవుగాని కర్మలిప్తుడవుకావు. జ్ఞానస్వరూపుడవును జ్ఞానదాతవునగుదువు. నిత్యముక్తుడవై నిత్యముక్తినిచ్చెదవు. హరిశబ్దవాచ్యుడవు. నీకు నమస్కారము.

జన్మాదిభిర్జనే మోహానుగ్రహావధికారతః
కరోషి సామ్ప్రతం భూయోఽనుగ్రహస్తు భవేన్మయి ॥ ౪౭

త్వదపాంగలవో భూయాదిహాముత్రేష్టవర్షణః
అన్యథా నాస్తి సందేహ ఇతి చిత్తే సునిశ్చితమ్ ॥ ౪౮

తా॥ ఓ ప్రభూ! నీ వ్యవహారములనే భక్తుల అధికారి భేదములను అనుసరించి మోహమును అనుగ్రహమును చూపుదువు. దీనుడనగు నా యందనుగ్రహమునే చూపుము. నీ కటాక్షలేశమువలననే ఇహపరముల సిద్ధి యేర్పడుట. కానిచో కాదు. ఇది నా విశ్వాసము.

ఓం నమో వేంకటేశాయ పురుషాయ మహాత్మనే
మహానుభావాయ మహామాయినేఽమేయకర్మణే ॥ ౪౯

తా॥ ఓ వేంకటేశ్వరా! పురుషోత్తముడును మహాత్ముడును మహానుభావుడును మహామాయావియును అప్రమేయములగు చేష్టలజేయువాడును అగు నీకు నమస్కారము.

స్థలేషు దుర్గేషు జలేషు ఖేషు గర్వేష్వరణ్యేషు చ ైతవేషు
నామ్నైవ ధావ్యం ఖలు సర్వలక్షణం మాయావినో విశ్వకుటుంబినస్తే॥

తా॥ స్థలము దుర్గము జలము ఆకాశము గర్వము అరణ్యములలో ఎట్టి సంకటములందైనను మాయావియు విశ్వకుటుంబియునగు నీ నామమును స్మరించినచో అది సంకటములదీర్చును.

మహావిపత్సు త్వన్నామస్మరణే తద్వినాశనమ్
బహుసమ్పత్సు త్వన్నామ విస్మృతౌ తద్వినాశనమ్ ॥ ౫౦

తస్మాత్త్వన్నామసక్తోఽహం సర్వదా త్వదనుగ్రహాత్
త్వత్ప్రేరితస్త్వదీయత్వాన్మత్పుణ్యం త్వద్దయాబలమ్ ॥ ౫౧

మును సంధించి ప్రయోగించగా శత్రుసైన్యమంతయు దిగ్భ్రమచెంది ఒకరి నొకరు కొట్టుకొనుచు కరచి మ్రింగుచు పిచ్చిపట్టినట్లు పిశాచములుపట్టినట్లు తిరుగనారంభించిరి.

విరిఞ్చేనాభ్యనుజ్ఞాతో వాయుర్బ్రాహ్మణరూపధృత్ ॥ ౭౭
జజాప నృపతేః కర్ణే సౌదర్శన షడక్షరమ్

గోబ్రాహ్మణహితార్థాయ చక్రేణ నృపనన్దనః ॥ ౭౮
హర దైత్యశిరశ్శీఘ్రమిత్యుక్త్వాఽన్తర్దధే చ సః

తా॥ ఇంతలో బ్రహ్మదేవునిచే ఆజ్ఞాపింపబడినవాయుదేవుడు బ్రాహ్మణ వేషమును ధరించి రాజుచెవిలో సుదర్శనషడక్షరీ మహామంత్రము నుపదేశించి ఓరాజా! గోబ్రాహ్మణులకుహితముచేకూరుటకై చక్రాయుధముచే దైత్యుని శిరమును ఖండింపుము. అనిచెప్పి అంతర్ధానముజెందెను.

బ్రాహ్మణస్య వచశ్శ్రుత్వా చక్రవర్తీ మహామనాః ॥ ౭౯
సుదర్శనం సహస్రారమాదదే భగవానివ
చక్రపాణిం నృపం వీక్ష్య మత్వా చక్రధరం హరిమ్ ॥ ౮౦

భయవిభ్రాన్త చిత్తస్య సింహాదస్య శిరస్తదా
సుదర్శనేన చిచ్ఛేద చక్రవర్త్యపునర్భవమ్ ॥ ౮౧

అన్యే తు తస్యానుచరా దైత్యవీరాస్ససైనికాః
గాన్ధర్వమోహితాస్తస్థుస్తత్రైవ రణమణ్డలే ॥ ౮౨

తా॥ బ్రాహ్మణరూపధారియగు వాయుదేవునివచనమును శిరసావహించి సౌదర్శనాస్త్రోపదేశబలముకలిగినరాజు చక్రాయుధమునే సింహాదుని శిరమును రెండవమారు ఉదయించకుండా ఖండించివైచెను. ఇతర దైత్యులందరు నిశ్చే గాంధర్వాస్త్రముగ్ధులై యుద్ధభూమియందు పడియుండిరి.

తస్యోపరి నరేన్ద్రస్య పుష్పవర్షాణి జజ్ఞిరే
అథ చామరవాద్యాని వాద్యన్తేస్మ సమన్తతః ॥ ౮౩

తా॥ స్వామిపుష్కరిణీ తీర్థపరిచర్యచేయువాడు ఇహజన్మమునందే శ్రేష్ఠ వైశ్వర్యము నందును.

సనకవచనము :—

యస్యాస్తీరే నివసతి శ్రీనివాసః పరాత్ పరః
సా ధన్యా స్వామిసరసీ సేవతే తాం య ఆత్మవాన్ ॥ ౭౨

తా॥ ఏ సరస్సుతీరమున పరాత్పరుడగు శ్రీనివాసుడు వసించుచున్నాడో ఆస్వామిసరస్సు ధన్యమైనది. అచ్చట స్నానఫలము పుణ్యాత్ములకుగాని లభించదు.

సనందనవచనము :—

విష్ణుపాదోద్భవం బ్రహ్మకరస్పర్శపవిత్రితమ్
పవిత్రితేశానజటాజూటం స్వామిసరోజలమ్ ॥ ౭౩

తా॥ విష్ణుపాదములందు జనించి చతురాననకరస్పర్శచే పూతమై ఈశుని జటాజూటపాతముచే పవిత్రమైనది స్వామిపుష్కరిణీజలము.

సనత్కుమారవచనము :—

యా పునాత్యాప్లవాత్ సమ్యక్ భువనాని చతుర్దశ
స్వామిపుష్కరిణీ ధన్యా సా సర్వఫలదాయినీ ॥ ౭౪

తా॥ చతుర్దశభువనములను స్నానమాత్రముచే పవిత్రములుగాజేసి సర్వ కామముల నీయగల స్వామిపుష్కరిణీ ధన్యమైనది.

వామదేవ వచనము :—

సరాంసి యాని దివ్యాని సన్తి త్రిజగతీతలే
తేషామేషా స్వామినీ హి 'స్వామిపుష్కరిణీ' త్యతః ॥ ౭౫

తా॥ మూడు లోకములను పవిత్రము చేయగల శక్తిగల్గి, వాట్లకు ప్రధానమున నుండుటచే దీనికి స్వామిపుష్కరిణి యను పేరు వచ్చినది.

సనాతనవచనము :—

యే నరాః ప్రాతరుత్థాయ స్వామిమాం కీర్తయన్తి తే
స్వామిపుష్కరిణీం భక్త్యా విశన్తి విమలం పదమ్ ॥ ౭౬

జయేశః సర్వజగతాం జయ శ్రీకణ్ఠపూజిత ।
జయాఽఽత్మేశ్వర జీవాతో ! జయ త్వమపరాజిత " ॥ ౩౬

తా॥ ఓ శ్రియఃపతీ ! సర్వవ్యాపకా ! సత్యస్వరూపా ! అచ్యుతా ! అనిరుద్ధా ! సనాతనపురుషపుంగవా ! ఆత్మేశ్వరా ! అపరాజితశక్తిసంయుతా ! షాడ్గుణ్యపరిపూర్ణా ! నీకు జయమగుగాక.

## శ్రీ శ్రీనివాసావిర్భావఘట్టము

స్తుత్యాఽనయా ప్రసన్నోఽస్మిన్ విమానే పరమః స్వరాట్
సహస్రాదిత్యసఙ్కాశః సహస్రేన్దు సమప్రభః ॥ ౩౭

సహస్రహుతభుక్ప్రఖ్యో విఖ్యాతవిభవోదయః
చతుర్భుజః శఙ్ఖచక్రవరావనతహస్తకః ॥ ౩౮

శ్రీవత్సకౌస్తుభోరస్కో వైజయన్త్యా విరాజితః
ఉద్యత్ప్రచణ్డమార్తాణ్డప్రతీకాశకిరీటకః ॥ ౩౯

మాణిక్యకణ్ఠహారశ్రీపీఠపట్టవిరాజితః
కర్ణపాలీసమాలమ్బిమకరాననకుణ్డలః ॥ ౪౦

హారకేయూరకటకకఙ్కణాఙ్గదసున్దరః
అఙ్గులీయచ్ఛన్నకరోదరబన్ధనశోభితః ॥ ౪౧

ప్రవాళముక్తాప్రత్యుప్తనవరత్నసుదామకః
శృఙ్ఖలాబద్ధకౌక్షేయకిఙ్కిణీకకటిస్థలః ॥ ౪౨

పీతకౌశేయవసనో దీప్తమఞ్జీరహంసకః
కిఙ్కిణీదామాఙ్గుళీయవిరాజితపదామ్బుజః ॥ ౪౩

సర్వాభరణసంయుక్తః సర్వావయవసున్దరః
పుణ్డరీకావిశాలాక్షః పుష్పదామవిరాజితః ॥ ౪౪

అష్టాఙ్గైర్ధూపకైర్దివ్యాఽలేపనైః పుణ్యగన్ధిభిః
సమ్యక్త్వానాఙ్కితాఙ్గశ్రీః పూర్ణచన్ద్రనిభాననః ॥ ౪౫

